10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్‌రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 8—8—41 | సంచిక 32

# మీసాల అంతర్ధానం

## కడపనుండి కల్లుఅంగళ్లు పాడుటకు వచ్చిన ఆసామి మీసాలు కత్తిరించి, కొట్టి, డబ్బు దోచుకున్నారనే నేరారోపణ.

### 14 మంది అరెస్టు.

జోలారుపేట జమీందారు బావమరిదినిగూడ అరెస్టు చేయుట.

నెల్లూరుతాలూకా కల్లుఅంగళ్లయాలం ఆగష్టు 1 తేది కావలి డిప్టికలెక్టరువల్ల జరుపబడింది. ఈజిల్లా వారేగాక కల్లుభూతం అంతర్ధానమైన కడపనుండి గూడా దాసరి సుబ్బరామయ్య అనే పాటదారుగూడావచ్చాడు. వీరు గతసంవత్సరంగూడా పాటకు వస్తే వీరినేదో యథోచితంతో సరిపెట్టుకున్నారట. గత సంవత్సరం వీరు కావలి, చిట్టగుంట మున్నగు అంగళ్లు కూడా పాడియున్నారు.

ఇక్కడ టవునుఅంగళ్లు మామూలుగా దేవరాజులు గ్రామణి నాటూరుగారే పాడుతుంటారు. ఈసంవత్సరంనాటూరుమీద పైపోటీగా ఈకడప ఆసామి దాసరి సుబ్బరామయ్యకూడా పాడాడట. ఇందువల్ల టవునుఅంగళ్లమీద షుమారు ఏడు వేలదాకా పాట పెరిగిందట. ఎంత పెరిగినా మామూలుగాపాడే నాటూరే పాడుకున్నాడు.

తే 1 ది నెల్లూరు పాటలు పూర్తి చేసుకొని తే 2 ది ఉ॥ 10 గం॥లకు ఈ దాసరి సుబ్బరామయ్య ప్రభృతులు జట్కాబండిమీద నెల్లూరుకు 3 మైళ్ళదూరంలోఉండే కోవూరుకు (ఇక్కడే కోవూరుతాలూకా యాలంపాటలు) పోతుండగా మధ్య చాలుచింత చెట్లవద్ద దుండగీండ్రువచ్చి సదరు సుబ్బరామయ్యను పట్టుకొని క్రిందదోసి మీసాలు కత్తిరించారనీ, కత్తితో పొడిచారనీ, రు 2000 దోచుకున్నారనీ కంప్లెంటుజరిగింది. దేవరాజులు దగ్గరవుండి చేయించినాడనీగూడ ప్రథమ రిపోర్టులోఉందట. సదరు సుబ్బరామయ్యకు దెబ్బలు, మీసాలు పుస్తీలు కత్తిరించడం, మరి ముగ్గురికి గూడ దెబ్బలు.

ఈసందర్భంలో దేవరాజులు గ్రామణిగారు కల్లుపాటలకు కోవూరువచ్చియుండగా పాటలు అయినతర్వాత కోవూరుతాలూకా ఆఫీసువద్దనే అరెస్టుచేశారు. ఆరోజు నాటూరుతోచేర 9 మందిని, మరురోజు (తే 3 ది) 5 మందిని మొత్తం 14 మందిని అరెస్టుచేశారు. ఇందులో జోలారుపేట జమీందారుకు కొమ్మిన బావమరిది తాసుబోతు కాటంరెడ్డి పేరారెడ్డి, మరికొందరు నాటూరు నౌకరులు, తక్కినవారు అరవమాలలు ఉన్నారు.

4 తేది కావలి సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు వద్ద నాటూరుకు బెయిల్ యివ్వమని కోరగా చార్జిషీటు దాఖలుచేయలేదుగాన జామీను నిరాకరింపబడెను. 8 తేదివరకు రిమేండు యివ్వబడినది. నాటూరుగారికి వళ్లు జబ్బుగా ఉన్నందున నెల్లూరు పెద్దఆసుపత్రిలో చేర్చబడెనట. కేసు కావలిసర్కిల్ టి. బి. శ్రీనివాసరావు అన్వేషణలోనున్నది.

*

ఈనేరం జరిగినప్పుడు దుండుగునకు బంధు మిత్రుపక్కల మనుష్యులు ఉన్నారు. అప్పుడు కొంగొకటి అదారినవచ్చిందనీ, దానిలో నాటూరు ఉండినాడనీ ఊహాపడ్డారు. విచారిస్తే అకారు పెళ్లకూరువారిదనీ దానిలో నాటూరు లేడని తెలుస్తుంది. నేరం జరిగినప్పుడు నాటూరు అక్కడలేడనీ, తర్వాత కోవూరుకు పోయినాడనీ తెలుస్తుంది. అరవమాలలు వగయిరాలను ఆ సుబ్బరామయ్య ఎక్కిపోతుండిన జట్కాబండివాని గుర్తింపువలన అరెస్టుచేశారు.

సుబ్బరామయ్య గుర్తింపు ఇంకా జరగలేదని తెలిసో - లేదో జరుగవచ్చునని అంటున్నారు. ఒకమాట: పాడుతున్నదని ఈ అరవమాలలు యిలాటి ద్రోహాల కొడిగట్టడం మాత్రం తగనిపని.

*

సుబ్బరామయ్య కేసు తీవ్రమైందే! విచారించి అపరాధులకు కఠినంగా శిక్షించతగిందే. కాని సుబ్బరామయ్యా! ఆ జిల్లాలో మానిన కల్లువ్యాపారానికి ఈ జిల్లాకు రావాలెనా?

చూచారా! కల్లు ప్రవృత్తి, కల్లుదోష్యం యెంత పనిచేసిందో? కాంగ్రెస్ మంత్రివర్గమే వుంటే ఈ సుబ్బరామయ్య మీసాలు, పుస్తీలు సురక్షితంగా ఉండేవి. ఎందువల్లంటే ఈపాటికి కల్లుదేవత పరారు చిత్తగించివుండేది. ఖర్మ!!

తక్కినవివరాలు వచ్చేవారం.

## సత్యాగ్రహి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి భార్య దుర్మరణం.

లోకులు మంచి అనుకుంటారు, చెడ్డాఅనుకుంటారు. ఆమె ఇందుపూరు ములుమూడి హాపిరెడ్డి తనయ. పేరు సరసమ్మ 20 ఏండ్లుదాటనివయస్సు ఇంతలోనే ఆకతుపున రెండుకాయలు కాచినది ఆ ఇద్దరు మగశిశువులే. సరసమ్మఅంటే అల్లూరులో ఆబాలగోపాలం చేతులెత్తి మొక్కేవారే.

భర్త పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి సత్యాగ్రహంజేసి జైలుకుపోయి గత 26 తేదిన్నే విడుదలైవచ్చాడు. అదిమొదలు ఇద్దరు అన్యోన్యంగానే ఉన్నారంటారు రెడ్డిశ్రేయస్సు కోరేవారు.

కాని 3 తేది మధ్యాహ్నం భర్తకు అన్నం పెట్టింది భోజనానంతరం సందులోకి పోయిందట. తర్వాతచూస్తే సరసమ్మ శవం సందులో బావిలో తేలియుండట. ఏమిటీఖర్మ?

భర్త జైలునుండివచ్చి వారంరోజులుగూడా కాలేదు. ఇంతలో ఆత్మహత్య చేసుకోవలసినంతంగూడా కారణమేమి వినుపించనీయడం లేదు. ఏకారణంచేతనైతేనేం పార్వ్యలలాము సరసమ్మమాత్రం భర్తను, ఇద్దరిబిడ్డల్ను వదలి పరలోకం పోయింది. ఈమసర్యారకు ఆవూళ్లో అష్టాదిపత్యం వారు కంటతడిపెట్టిన వారే. ఇంగిను అల్లి మాత్రం ఈ చంద్రశేఖరరెడ్డికి దక్కిదికాదండి!

ప్రమాదవశాత్ కాలుజారి బావిలో పడ్డదని పంచాయతీ తీర్మానించిందట లెండి!

దేముడనేవాడే బ్రతికిఉంటే ఈలాఅక్రమాలు జరుగవండి! రెడ్డిగారు ఆపాటిస్థితైలుకు పోకుండినా అదిన్ని దక్కేదేమో?

ఇంకేమైనా మీకు వినిపించవలసిన విశేషముంటే వచ్చేవారం వ్రాయగలను.

—మానిశేఖర.

---

### కొవ్వూరు సత్యాగ్రహి

జైలునుండి 3 తేదిన విడుదలయిన కొండుపల్లి లక్ష్మీనారాయణ నరసింహాలుగారికి ఘనముగ స్వాగతమివ్వబడెను.

—రాచర్ల వెంకట

---

### ఇంటి కృష్ణరావుగారు.

ఇంటి కృష్ణరావుగారు ఆగష్టు చివర వారములో సత్యాగ్రహం చేస్తారట.

---

# కాళహస్తి సభలు

**శ్రీ భారతీదేవి రంగాగారు కాళహస్తి, కొణతనేరి, బ్రాహ్మణపల్లె సభలలో ఉపన్యసించిరి. సభలకు వేనకువేలు రైతులు విచ్చేసి అపూర్వోత్సాహమును వెల్లడించిరి. కొణతనేరిలో సన్మానపత్రముతోటి వెండి కప్పును బహూకరించిరి.**

—మా ప్రత్యేకవిలేఖరి.

ఎవరివల్లనైతేనేం రైతురక్షణయాత్ర కాళహస్తి తాలూకాలో కాలుపెట్టకుండా అరికట్టబడింది. ఆయుజ్వలప్రవాహమే ఈ మహాసభల రూపమున ప్రవహించింది. కావుననే కాలజ్ఞాన తత్వవేత్తలగు రాచకీయజ్ఞులెవ్వరును మహా ఉద్యమ వేగాలనెప్పుడు అరికట్టరు. ఏ ప్రభుత్వమును అట్టి పిచ్చిపని చేయదు. అట్లు చేసినప్పుడంతా దాని ప్రతిఫలాన్ని ఆ ప్రభుత్వాలనుభవించే తీరినవి.

రైతురక్షణయాత్ర అరికట్టబడినందున తాలూకా రైతుల్లో ఒకవిధమైన నిరుత్సాహమేర్పడినది. దాన్ని యువకబృందం మరోరూపాన బహిర్గతమొనర్చాలంటే వృద్ధ కాంగ్రెసు వేత్తలు మేము సాయపడమని భీష్మించి కూర్చున్నారు. కాని పాకాల, నిడమానూరు వెంకట్రామనాయుడుగారి కృషితో కాళహస్తి, బ్రాహ్మణపల్లె, కొణతనేరి యువకబృందం నడుములు బిగించింది. మంచి ఉత్సాహం, మంచి ఉద్వేగం, పల్లెపల్లెదిరిగి చాకాలు ఊదారు అఖిలభారత రైతుసంఘాధ్యక్షిణి మా భారతీదేవి రంగాగారు వస్తున్నారని. ఓ ఎక్కడి ఉత్సాహం, ఎక్కడి ఆనందం, ఎక్కడి భక్తి, ఎక్కడి ప్రేమ!!

తే 5 ది సా॥ కాళహస్తివద్ద స్వర్ణముఖి సైకత స్థలిలో చిన్నపందిరి, వేదిక అమర్చారు. 5, 6 వేల జనం సమావేశమైంది. ఇందులో స్త్రీ జనమే ఎక్కువ. దేవి, లక్ష్మీనారాయణ (రంగాగారి సోదరులు) మున్నగు పైటనుండి వచ్చిన నాయకవర్గము భజనలతో, మేళతాళాలతో, సభాంగణం ప్రవేశించారు.

ప్రథమంలో జాతీయగీతములు పాడిన వెనుక, నెల్లూరు వెంకట్రామనాయుడు సభాధ్యక్షత వహిస్తూ ప్రపంచాన్ని ఒకమాటు సింహావలోకనం చేస్తూ, పతిత భారతజాతి శృంఖలాలవిచ్ఛేదనా కార్యపర తంత్రులగు కార్మికకర్షక సోదరుల నుద్బోధిస్తూ ఉపన్యసించిరి. భారతీదేవిగారు భారత వీరనారీమణుల విధ్యుక్తధర్మాన్ని నిరూపిస్తూ, రైతు కూలీరాజ్యస్థాపన కృషిని వివరిస్తూ, చిత్తాస్వాతి సంధించినట్లు అమృత ప్రవాధారతో 1½ గంటసేపు మహోపన్యాస మిచ్చిరి. పాకాల, నిడమానూరు వెంకట్రామనాయుడుగారు రైతుఉద్యమ ప్రాధాన్యతనుగూర్చి చక్కగ నుపన్యసించిరి. తర్వాత జమీందారీవిధాన నిర్మూలనాన్ని గూర్చి, వెంటనే జమీందారీ పరిపాలనను ప్రభుత్వం సాగించవలసిన ఆవశ్యకతనుగూర్చి, అడవులు, శేరీలు, మున్నగునవి అన్యాక్రాంతము కాకుండా ప్రభుత్వము అరికట్టవలసిన విషయాన్నిగూర్చి, ఆ మెరిట్ సైటు మెంటు నిరసననుగూర్చి, డిటిన్యూలగూర్చి కొన్ని తీర్మానములు చేయబడిన పిమ్మట సభ పరిసమాప్తి చేయబడెను.

## కొణతనేరిసభ

తే 6 ది ఉ॥ 9.30 గంటకు కొణతనేరిలో మహాసభ జరిగెను. చుట్టుప్రక్కల కలవకూరు, పిడికిటిమాల, నెలబల్లి, చింతపూడి సింగమాల, ఇలగనూరు, ఖండ్రిగ మున్నగు పలుచోట్లనుండి రైతులు విచ్చేసిరి. నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎస్టేటు పెరిమిడి మున్నగు చోట్లనుండిగూడా విచ్చేసిరి.

సభాధ్యక్షులైన నెల్లూరు వెంకట్రామనాయుడుగారు జమీన్ రైతుల దుస్థితినిగూర్చి, కార్మిక కర్షకోద్యమాన్నిగూర్చి ఉపన్యసించిరి. తర్వాత శ్రీ భారతీదేవి రంగాగారు ప్రపంచ పరిస్థితులను గూర్చిన్నీ, హిందూదేశ రాచకీయ దుర్గతినిగూర్చిన్నీ, కార్మిక కర్షకవర్గము చేయవలసిన కృషినిగూర్చిన్నీ చక్కగ ఉపన్యసిస్తూ, రైతు వారిలోకాన్ని ఉద్బోధిస్తూ గూడా ఉపన్యసించిరి. తర్వాత పాకాల వెంకట్రామనాయుడుగారు రైతుఉద్యమాన్ని గూర్చి ఉపన్యసించిరి. పిమ్మట వారలు శ్రీ భారతీదేవిగారికి సన్మానపత్రమును, వెండికప్పును సమర్పించిరి. దేవిగారు ఉచితరీతి ప్రత్యుత్తరమిస్తూ వెండికప్పును స్వంతానికి తీసుకోనని, దీన్ని వేలంవేసి వచ్చినదాన్ని ఉద్యమానికి వినియోగించబడునని తెలిపి వేలంవేయగా పిడికిటమాల రైతురు 8 లకు వేలంలో కొనిరి. చుట్టుప్రక్క రైతులు కొందరు తమ కష్టములు అర్జీలరూపంగా విన్నవించుకొనిరి.

## బ్రాహ్మణపల్లెసభ

మిట్టమధ్యాహ్నం 12 గం॥కు గ్రామానికి ప్రక్క మామిడిచెట్లక్రింద మహాసభ జరిగెను. అక్కడ ప్రకటించిన ప్రోగ్రాము సా॥ 4 గం॥ లైయుండగా మధ్యాహ్నమే సభ జరుగవలసివచ్చినా చాలామంది రైతులు, రైతుమహిళామణులు విచ్చేసిరి. పాకాల వెంకట్రామనాయుడుగారు అధ్యక్షతవహిస్తూ రైతోద్యమ మహోదధని తలంచి పైహంగవీనమును పంచిరి. నెల్లూరు వెంకట్రామనాయుడు భారత రైతులదుస్థితిని గూర్చి ఉపన్యసించిరి. శ్రీ భారతీదేవిగారు రైతులదుస్థితి, వారికి కావలసిన అవసరాలు, అవి తీర్చుకొను మార్గాలు, మున్నగు విషయాలపై గంటసేపు ఉపన్యసించిరి. త్వరగా సభ విరమింపబడి శ్రీ దేవి మున్నగువారు తే 6 ది 2.40 గం॥లకు యెక్స్‌ప్రెస్సులో రేణిగుంటనుండి మద్రాసువెళ్లిరి.

*

పెద్దలు కలవకపోయినా యువకులే ఈమహాసభల కృషి విజయవంతంగా నెరవేర్చిరి. పెద్ద ముఖాలలో నెలబల్లె కృష్ణారెడ్డి మాత్రం కూడా వుంటిరి. కొణతనేరి, బ్రాహ్మణపల్లె మిన్నగుగ్రామాల రైతులు, ముఖ్యముగా స్త్రీల అపూర్వోత్సాహము చూడతగినది.

*

ఈమహాసభలు జరిపితే పోలీసులు పట్టుకపోతారని కొందరు భయపడి సభలకుగూడా రాలేదట. సిగ్గు! సిగ్గు!! ఈ 1941 లో గూడా యీలాంటివా రున్నారంటే క్యారరాక్షసాగ్రేసరుడు హిట్లరువింటే ఎగతాళి చేస్తాడేమోనని చెప్పకోవడానికి సిగ్గుగా ఉంది.

*

నాయకులను అడగకుండా ముందుగానే వస్తారని ప్రకటించే దుర్గుణం ఇక్కడికిగూడా ఉండింది. ఇదితప్ప, రాకపోతే ఉద్యమం దెబ్బ ప్రాకింది. పక్కవారల పలుకుబడి పోతుంది. ఇక మీదైనా యీలాంటి అపనారాలు జరుగకూడదునుమా!

శ్రీ కాళహస్తీశ్వరాయనమః

## కామరాజు కళారాధన

కమలతోటి మైత్రికి దారి తీసింది. సంసార స్త్రీ పరాయి పురుషునితో ప్రసంగించవచ్చునా అనే ప్రసక్తి కలగజేసే దప్పుడు. ఇంతకీ అసలీ స్నేహం, ఆమె పతి ప్రకాశ్ అనుమతిమీదనే సంఘటిల్లింది.

నిమ్మకు నీరోసినట్టు సాగిపోతున్న ఈ స్నేహం చూచి లోకులకు కంట్లో నెరసు పడినట్టయింది. ఇందుకు అనసూయ అనూయ బలమిచ్చింది.

ప్రకాశ్ - కామరాజుల బాల్య స్నేహానికే విరుగుడు మాత్ర లేదాయె లోకులు. ప్రకాశ్ దంపతుల దాంపత్యము తెంపు లేనిదే. అయితేనేం?—వారి పరస్పర అనుకూల్యత సంఘబలాన్ని ఎదిరించలేకపోయింది.

దృఢ మనస్కుడయినా, ప్రకాశ్ లోకాపవాదులకు లొంగిపోయి వికలచిత్తుడైనాడు. అర్థాంగిని అనలకు నెట్టాడు. కామరాజుపైన కత్తి కట్టాడు...

ఇంతటి ప్రళయ భీకరస్థితికి ఇట్టె సవరన పరచి, సఖ్యత చేసింది ప్రకాశ్ చెల్లెలు కాంతం. ఇట్లా ఆట కట్టించగలిగిన ఆ అమ్మాయి యెంత చాకచక్యురాలైవుండాలె! ఆమె చిత్ర ఎత్తులన్నిటిని—సారథి రామబ్రహ్మంగారు డైరెక్టుచేసిన కస్తూరిఫిల్మ్సు 'అపవాదు'లో అవలోకించగలం.

—


భాస్కరివారి

## భక్తిమాల

(తెలుగు)

అప్డంకి - భానుమతి.

నిరీక్షించండి.

విడుదల

సెప్టెంబరు 3



9 కేంద్రాలు

1. మారుతీసినిమా — బెజవాడ
2. ఇంద్రటాకీస్ — సికిందరాబాద్
3. కృష్ణటాకీస్ — రాజమండ్రి
4. సెలెక్టుటాకీస్ — విశాఖపట్నం
5. బృందావనటాకీస్—మచిలీపట్నం
6. క్రౌన్‌టాకీస్ — కాకినాడ
7. రాధాకృష్ణటాకీస్ — గుంటూరు

ఏలూరు

విజయనగరం



ఆ అమాయిక దంపతుల హృదయాలలో

అగ్నిపర్వతం బద్దలయింది - పళ్లెత్తుమాట అని యెరుగని ప్రకాశ్ ఆమెను అనరాని వని అడిపోశాడు - ఏ పాపమూ యెరుగని కమల బడబానలము చల్లార్చుకోటానికి బావికి పరువెత్తింది - దీనికంతకూ నలుగురూ చెప్పుకొనే ఆ గుసగుసలే...అయితే_నిలకడమీద నిజం బయల్పడదూ? మానవ తత్వాలను మనోహరంగా చిత్రించే

కస్తూరి వారి

# అపవాదు

డైరెక్టర్ — జి. రామబ్రహ్మం

తారాగణం:

రాజ్యం, బాలసరస్వతి, ప్రకాశరావు, రఘురామయ్య, పూర్ణిమ, బాలామణి, రాఘవన్, శేషగిరి, వరలక్ష్మి.

మ్యూజిక్: బి. యన్. ఆర్.

Produced at CENTRAL STUDIOS

For Bookings apply to:

SARASWATHI TALKIES LTD.,

Head Office: BEZWADA. | Branch: Gandhinagar, Bangalore City.


## ఎలికల్లువారి అక్రమము-మార్లగుంటపై ఆంక్ష

వెంకటగిరి దివాణములో చేరిన మార్లగుంట అగ్రహారం, చెరువు వాగునను, ఎలికంటి రైతులు ఆదివిరెడ్డిగారి సలహానమసరించి అడ్డుకట్టవేసి త్రిక్కగుంటకు వాగును త్రిప్పిరి. కారణము మార్లగుంటలోనుండే పేదజంగాలు ఎలికంటి రైతులకు సమానముగా వర్తించుచున్నారని. అనగా జంగాలు మంచాలమీద, అరుగులబల్లలమీద, కూర్చోరాదనిన్ని, దురుద్దేశముతో వారిని లోబరుచుకొనుటకై ఎలికంటికి మార్లగుంటవారెవరూ రాకూడదని ఎవరిఇంటికివచ్చినవారు 5 రు. అపరాధము ఇచ్చుకోవాలని పనిబాటలవారుకూడా వారితో మెలగరాదని గ్రామంలో ఆదివిరెడ్డిగారు ఆంక్షను ప్రయోగించారట. ఆ వాగు ఎలికంటికొంచెలోనుండి వచ్చునది. ఆ వాగుకంటె మార్లగుంటచెరువునకు వేరె గతిలేదు. ఏ మహానుభావులైనా వారినుద్ధరిస్తారా? ఓ. వి.

## శ్రీ రామయోగిగారి జన్మదినోత్సవం

శ్రీ రామయోగిగారు తీవ్రజ్వరముచేత కంజాపూరినుండి రాజాలకపోయినను యోగిగారి జన్మదినోత్సవము దిగ్విజయముగా జరిగిపోయినది. లక్షీపూజ, నూరారెడ్డి, నారాయణదాసుగారు మున్నగువారి భజనలు, నూరారెడ్డిగారి హరికథ, రమణమ్మగారి ఉపన్యాసం, మున్నగు కార్యక్రమం చక్కగా జరిగిపోయింది. షుమారు రెండు వేలమంది పేదలకు తుష్టిగా అన్నదానం జరిగింది. గ్రామస్థులగు నర్సారెడ్డి, సీతారామిరెడ్డి వెంకురెడ్డిగార్లు చక్కగా సాయపడిరి.

శ్రీ యోగిగారి దర్శనార్థం వచ్చిన తారాపూర్‌వాలా యోగిగారులేనందున వెళ్లిపోయిరి. సిలోనునుండి దర్శనార్థంవచ్చిన సోదరి సెల్వనాయకి నాగరత్నంగారు యోగిగారి రాకను నిరీక్షిస్తూ ఆశ్రమంలోనే యున్నారు.

యోగిగారు వస్తారనే చివరవరకు అందరు నిరీక్షిస్తుండినారు. చివరన కంజాపూరినుండిఉత్తరము రాబడినది. "యోగిగారు తీవ్రజ్వరంతో నున్నారు.కావున రాజాలరు." అని ఇప్పుడువారికి ఆరోగ్యం కొంచెం నెమ్మదిగావుందనీ, 10 దినాల్లో అన్నారెడ్డిపాళెం వస్తారనీ ఉత్తరం వచ్చింది.

—భక్తులు

## గూడూరు నిర్మాణకృషి

నిర్మాణ కార్యక్రమానికి ఉదార చరితులు పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు రు 750 లు విరాళము నిచ్చిరి. బోర్డుబికటే ఏర్పడ్డది. ఇంతవరకు వారేమీ చేయలేదు. ఇకనైనా పలనింకరేగి చేస్తారా, లేదా?

### కలరా

జూలై 17 తో ప్రారంభించి, నెలాఖరుతో ఆగింది. మొత్తం తగిలినకేసులు 23, ఇందులో చనిపోయినవారు 15 మంది. ఈసమయంలో కష్టపడి కలరాను అరికట్టిన వెంటిమెంట్, పెద్దన్నలకు మా అభివందనాలు. గుడ్ వర్కింగ్.

—ఆప్తైని

## యానాది హాస్టలుకు

### రాజేంద్రబాబు రు 250 లు

నెల్లూరు యానాదిహాస్టల్లుకు బాబు రాజేంద్రప్రసాద్ గారు రు 250 లు విరాళం పంపారట. వారికి ఉబ్బసవ్యాధి త్వరలో నెమ్మదియగునుగాక యని యానాది పిల్లలు భగవద్ధ్యానం చేస్తారు.

...Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.